అయినా సరే ఎప్పుడూ కోపం తెచ్చుకోడు.

సిద్దార్థ కోపమూ, చిరాకూ అంతా ఈ కులాల కుమ్ములాటల మీదే.. ఎక్కువ మనుషులూ, తక్కువ మనుషులూ అన్న తేడాలమీద... తక్కువ మనుషుల్ని ఎంత మాత్రం ముందుకెళ్ళనివ్వని ఎక్కువ మనుషుల మీద.... అతడి ఆలోచనలూ, అభిప్రాయాలూ, అంతర్మథనమూ అంతా అదే.... అసమానతలు లేని ఒక కొత్త ప్రపంచం కోసం... కొత్త సమాజం కోసం..

శ్రీమతి వి. ప్రతిమ 2004 సంవత్సరానికి గాను చాగంటి సోమయాజులు స్మారక పురస్కారాన్ని 17-1-2005 న విజయనగరంలో అందుకున్నారు. సుమారు 30 కథలదాకా వ్రాసిన ఈమె అరుదైన మంచి కథకుల్లో ఒకరు. సమాజంలో అంతర్లీనమైపోతున్న అవాంఛనీయ సంఘటనల మీద, అనవసర ఆర్భాటాలమీద, మనకి దేనికీ ఉపయోగపడని ఆడంబరాలమీద ఈ రచయిత్రి కలం తన స్పందనని తెలియజేస్తూ ఉంటుంది. ఈ కథ 'చినుకు' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం.

కేవలం రచనలవరకే తమ పరిధిని పరిమితం చేయకుండా సాహిత్య కార్యక్రమాలపట్ల, సాహితీ అంశాలపై విరివిగా చర్చలలో పాల్గొనడం వంటివి ఈ రచయిత్రికి సాహిత్యం పట్ల మక్కువను తెలియచేస్తోంది.

డాక్టర్ అరవింద్ అక్కడి ఘోర దృశ్యాల్ని, మనుషుల్ని ఖండ ఖండాలుగా నరికేసిన వైనాన్ని.... గోనె సంచుల్లో కూరి మూతి బిగించి కట్టి కుప్పలు కుప్పలుగా పోసి తగలబెట్టేసిన పెద్దకులాల వారిని చూసి అసహ్యంతో, ఆలోచనతో, ఆందోళనతో సాటి మనుషుల్ని మనుషులుగా చూడలేని పెద్దకులంలో పుట్టినందుకు సిగ్గు పడ్తున్నానంటూ ఆరాత్రి ఆత్మ హత్య చేసుకున్నాడు.

"ఏంటి కాంతీ మౌనంగా వున్నావు. గురుడేంటి సీరియస్‌గా వున్నాడు' దయాకర్ ఒకడుగు వెనక్కేసి.. సిద్దార్థకు వినపడని స్వరంతో ప్రశ్నించాడు.

నవ్వింది కాంతి.

'కవిత పోటీకి పంపానని.. బహుమతి వచ్చిందనీ' గుసగుసగా అంటూ సిద్దార్థ కేసి చూసింది.

'తప్పేముంది.. తన తపనంతా పీడిత జనం కోసమే కదా... అదే వ్రాశాడు. అదే పంపావు. దానికే బహుమతొచ్చింది... హర్షించాలి'...

నిజమే దేనికోసమైతే అర్ధరాత్రి బుద్ధుడు అర్ధాంగినొదిలిపెట్టి వెళ్ళిపోయినట్లుగా సిద్దార్థ తన ఆస్థిపాస్థులన్నింటినీ వొదిలిపెట్టి బయటికొచ్చాడో, ఆ పీడిత జన పక్షాన నిలిచి అతడేం వ్రాసినా బహుమతికి అర్హమైనవే కదా.

"అరవింద్ మరణమే సిద్దార్థని చాలా మార్చేసింది... ప్చ్" దయాకర్ సిద్దార్థ వూరివాడే.. చిన్ననాటినుండీ కలిసి తిరిగిన, కలిసి చదువుకున్న మిత్రులు.

కలిచేడు దుర్ఘటనలో... గాయపడ్డ నిమ్న కులాల వారికి వైద్యం చేయడం కోసం వెళ్ళిన సిద్దార్థ అన్న

"అరవింద్ మరణం సిద్దార్థని అతలాకుతలం చేసేసింది.. ఆ సంఘటనతోనే విరక్తిచెంది అమ్మా నాన్నల్ని, అక్కచెల్లెళ్ళనీ, ఆస్థిపాస్థుల్నీ వొదిలిపెట్టి వచ్చేశాడు" ఇదివరకు ఎన్నోసార్లు చెప్పిందే అయినా... అప్పుడే మొదటిసారి చెప్తున్నట్లుగా చెప్పాడు దయాకర్.

దయాకర్ చెప్పేది వింటూ మౌనంగా తలూపింది కాంతి. పదడుగులముందు నడుస్తున్నాడు సిద్దార్థ.

"మళ్ళీ కొత్త బంధనాల్ని తగిలించుకోవడం సిద్దార్థకి యిష్టంలేదు. మిత్రులందరి ఒత్తిడి మూలంగానూ... నువ్వు, నీ వ్యక్తిత్వమూ నచ్చడం తోనూ అతడి జీవితంలో భాగమయిపోయావు" ఇందుకు నేనూ కారణమే సుమా అన్నట్లుగా నవ్వాడు దయాకర్.

నిజమే మొదట్లో సిద్దార్థ మాటలు ఎంతకీ అర్థమయ్యేవి కావు.... ఉన్నట్టుండి 'అనాథగా తిరుగుతోన్న పద్యాన్ని గురించి మాట్లాడుకుందాం' అనేవాడు... ఒక్కోసారి కళ్ళనీళ్ళు తిరుగుతూండగా ఆకలిని చంపుకోవాలో, తమకు తాము చంపుకోవాలో తెలీక రెక్కలల్లార్చే వర్గాల గురించి పెదవు

